**Andhra Jyothi**

# నెలాఖరులో ఉద్యోగ భేరీ

## 740 ఏఈఈ పోస్టులతో ఏపీపీఎస్సీ తొలి నోటిఫికేషన్




**కొత్త ఖాళీలతో పాటు బ్యాక్‌లాగ్ కలిపి ఒకటిగా**

**రాత, మౌఖిక పరీక్షల్లో మెరిట్ ప్రాతిపదికగా ఎంపిక**

**నవంబరులో పరీక్ష నిర్వహణకు సన్నాహాలు**

హైదరాబాద్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ నిరుద్యోగులకు శుభవార్త. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు 740 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) ఉద్యోగాల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఈ నెలాఖరులో నోటిఫికేషన్ విడుదల చేయనుంది. కొత్తగా ఏర్పడిన ఖాళీలతో పాటు బ్యాక్‌లాగ్ పోస్టులను కూడా కలిపి భర్తీ చేయనున్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో ఏపీపీఎస్సీ జారీ చేసే తొలి నోటిఫికేషన్ ఇదే. ఎలాంటి వివాదాలు లేనందున ఏఈఈ పోస్టులకు ఈ నెలాఖరులో నోటిఫికేషన్ ఇచ్చేం దుకు కమిషన్ కసరత్తు చేస్తోంది. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్ .. తదితర విభాగాలకు సంబంధించిన ఏఈఈ పోస్టుల భర్తీకి సెప్టెంబరులో దరఖాస్తులు స్వీక రించి.. నవంబరులో రాత పరీక్ష నిర్వహించేందుకు

## నెలాఖరులో ఉద్యోగ భేరీ

(మొదటి పేజీ తరువాయి)

సమాయత్తమవుతోంది. గరిష్ఠ వయోపరిమితిని పెంచుతూ ప్రభుత్వం 2014 సెప్టెంబర్ 23న జారీ చేసిన ఉత్తర్వులు వచ్చే నెల 30 వరకు అమల్లో ఉన్నం దున ఏఈఈల నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఇబ్బంది ఉండ దని కమిషన్ భావిస్తోంది. సదరు ఉత్తర్వుల ప్రకారం గరిష్ఠ వయోపరిమితి ఓసీ అభ్యర్థులకు 40 సంవత్సరాల వరకు ఉంటుంది. రిజర్వుడ్ కేటగిరీ అభ్యర్థు లకు నిబంధనల ప్రకారం సడలింపు ఉంటుంది. రాత పరీక్ష, మౌఖిక పరీక్షల్లో మెరిట్ ప్రాతిపదికగా సెలక్షన్స్ జరుగుతాయి. ఏఈఈ నోటిఫికేషన్ తర్వాత.. గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేసే దిశగా కమిషన్ అడుగులు వేస్తోంది.